తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
బుధవారం
4 జూన్ 2025
పేజీలు : 08
Follow :





## ఘనంగా ఈతకోట గోపాలకృష్ణ జయంతి

### నివాళులర్పించిన అంబేద్కర్ ఆశయ సాధన సంఘం

**బోడుప్పల్-జనంసాక్షి :** తెలంగాణ ఉద్యమకారుడు అంబేద్కర్ ఆశయ సాధన సంఘం సభ్యుడు కీర్తిశేషులు ఈతకోట గోపాలకృష్ణ జయంతి కార్యక్రమాన్ని అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కీర్తిశేషులు గోపాలకృష్ణ కుటుంబ సభ్యులు,తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ కుమారుడు సూర్యకిరణ్,అంబేద్కర్ ఆశయ సాధన సంఘం సభ్యులు గోపాలకృష్ణ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం అంబేద్కర్ ఆశయ సాధన కోసం, తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో ఈతకోట గోపాలకృష్ణ చేసిన సేవలను స్మరించుకున్నారు.భవిష్యత్తులో వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని,నత్తి మైసయ్య హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గోపాలకృష్ణ కుటుంబ సభ్యులు ఈత కోట సుబ్రహ్మణ్యం కుమారి,దుర్గ భార్య కరుణ,అదిని నందీశ్వర్, అంబేద్కర్ ఆశయ సాధన సంఘం సభ్యులు ఎక్కిరాల లక్ష్మీ నరసయ్య మైసగళ్ళ శ్రీకాంత్,బొల్లం శశి కుమార్ సవరపు బయన్న,ఈ రమేష్, రవికుమార్,సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# రియల్ మోసం

### జయత్రి రియల్ ఎస్టేట్ సంస్థ ప్రీలాంచ్ పేరిట రూ.300 కోట్ల మోసం

### బాధితుల ఆవేదన.. న్యాయం కోసం ప్రభుత్వ జోక్యం కోరిన బాధితులు



సిటీ బ్యూరో, జూన్ 3:
హైదరాబాద్ శివారులోని గోపన్‌పల్లిలో తక్కువ ధరకు ప్లాట్లు అందిస్తామని చెప్పి, జయత్రి రియల్ ఎస్టేట్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ప్రీలాంచ్ ఆఫర్ పేరిట భారీ మోసానికి పాల్పడినట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. వందలాది మంది మధ్యతరగతి ప్రజల నుంచి రూ.300 కోట్లకు పైగా వసూలు చేసి, సంస్థ పరారీలో ఉందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

జయత్రి సంస్థ ఆకర్షణీయ బ్రోచర్లు, డిస్కౌంట్ ధరలతో ప్రీలాంచ్ ఆఫర్ల పేరిట ప్రైమ్ ప్లాట్లు ఇస్తామని నమ్మబలికిందని బాధితులు తెలిపారు. కేపీహెచ్‌బీ కాలనీ 6వ ఫేజ్ వద్ద 100 మందికి పైగా ఉద్యోగులతో కూడిన విలాసవంతమైన కార్పొరేట్ కార్యాలయం చూపించి, పెద్ద సంస్థ అని నమ్మేలా చేసిందని వారు చెప్పారు. రెండేళ్లలో ప్లాట్లు అప్పగిస్తామని చెప్పి, రూ.20 లక్షల నుంచి రూ.1.8 కోట్ల వరకు వివిధ దశల్లో చెల్లింపులు వసూలు చేసిందని బాధితులు ఆరోపించారు. అయితే, గడువు ముగిసినా ప్లాట్లు అప్పగించకుండా వివిధ సాకులు చెప్పి కాలం గడిపేస్తోందని వారు తెలిపారు. ఈ సంస్థను ఫిబ్రవరి 2021లో కాకర్ల శ్రీనివాస్ అనే ప్రధాన నిందితుడు మరో 19 మంది డైరెక్టర్లతిగా స్థాపించినట్లు సమాచారం. గతంలో హిల్టన్ జయ డైమండ్ పేరిట ఓ వెంచర్‌లో మోసం చేసిన ఈ సంస్థకు చెందిన శ్రీనివాస్‌తో పాటు కొందరు అరెస్టై, ప్రస్తుతం బెయిల్‌పై ఉన్నారని బాధితులు చెప్పారు. రాజ మండ్రిలో కూడా ఇలాంటి మోసాలకు పాల్పడినట్లు వారు తెలిపారు.

**పోలీసులు, ఈడీకి ఫిర్యాదు**

ఈ మోసంపై బాధితులు పోలీసులు, ఈడీ, మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేసినప్పటికీ, ఎలాంటి చర్యలూ తీసుకోలేదని వర్మ కుమార్, మూర్తి, ప్రసాద్, గణేశ్ తదితరులు ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు జోక్యం చేసుకుని, నిందితులను అరెస్టు చేసి, వారి ఆస్తులను స్వాధీనం చేసుకొని న్యాయం చేయాలని కోరారు. తాము మధ్యతరగతి కుటుంబాల నుంచి వచ్చినవారమని, పెట్టిన ప్రతి రూపాయి కష్టార్జితమని వారు పేర్కొన్నారు.




## భూ భారతి చట్టం రైతుల భూముల రక్షణకు వజ్ర కవచం

- భూమి ఉన్న ప్రతి రైతు కూ భూ భద్రత అవసరమే
- మనిషకి ఆధార్ కార్డు గుర్తింపు లాగే భూమికి భూదార్
- రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోండి : పిఎసి చైర్మన్ అరికెపూడి

➤ మెయిన్‌లో..





## నాణ్యమైన విత్తనాలతో-లాభసాటిగా వ్యవసాయం

- పిఎసిఎస్ చైర్మన్ గట్ల కేశవరెడ్డి
- మండల వ్యవసాయ అధికారి రేణుక చక్రవర్తి

**తలకొండపల్లి జూన్ 03(జనంసాక్షి):**
నాణ్యమైన విత్తనాలు రైతులకు అందినప్పుడే వ్యవసాయం లాభసాటిగా ఉంటుందని పిఎసిఎస్ చైర్మన్ గట్ల కేశవరెడ్డి అన్నారు.మంగళవారం తలకొండపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న నాణ్యమైన విత్తనం,రైతన్నకు నేస్తం అనే కార్యక్రమంలో భాగంగా ఉచితంగా 38 ఆర్ఎన్ఆర్ వడ్ల బ్యాగులను రైతుల కు అందజేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశం లో వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ రాజేశ్వర్ నాయక్ మాట్లాడుతూ గ్రామ గ్రామాన నాణ్యమైన విత్తనం రైతులకు అందినప్పుడే లాభసాటి వ్యవసాయానికి సోపానం అవుతుందని అన్నారు.వ్యవసాయ విశ్వవిద్యాల యం సరఫరా చేస్తున్న మూల విత్తనాలను వాడి నాణ్యమైన విత్తనాలు రైతులు తయారు చేసుకోవచ్చని,మూల విత్తనం నుండి వచ్చిన విత్తనాన్ని మూడు సంవత్సరాల వరకు రైతులు పొలంలో వేసుకొని సుమారు 15-20 శాతం అధిక దిగుబడి సాధించ వచ్చని రైతులకు సూచించారు.అధిక మొత్తములో రసాయనిక ఎరువులు వాడకుండా సిఫారసు చేసిన మోతాదులో మాత్రమే ఎరువులను వాడుకోవాల న్నారు. ప్రతి రైతు భూసార పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు.ప్రభుత్వం రైతును రాజు చేయాలనే సంకల్పంతో పనిచేస్తుందని పేర్కొన్నారు.కావున రైతులు వ్యవసాయ సాంకేతికను ఉపయోగించుకొని రెట్టింపు దిగుబడులను సాధించుకోవాలని కోరారు.

మండల వ్యవసాయ అధికారి రేణుక చక్రవర్తి మాట్లాడుతూ.. శాస్త్రవేత్తల సూచనలను పాటిస్తూ రైతులు అధిక దిగుబడులను సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్లు అంజయ్య గుప్తా, శ్యాంసుందర్ రెడ్డి,అజీమ్,చర్ల వెంకట్ రెడ్డి,వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీకాంత్,లలిత సుస్మిత, శిరీష, త్రిలోక్య, అనిత, అర్చన, వివిధ గ్రామాలకు చెందిన రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు నిధులు కేటాయించండి

• సీఎం రేవంత్ రెడ్డి సూచనలతో జీహెచ్ఎంసీ కమిషనర్‌ను కోరిన పరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్ జూన్ 03 (జనంసాక్షి):** ఉప్పల్ నియోజక వర్గంలోని కాప్రా సర్కిల్‌లో వివిధ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసి పనులను చేపట్టాలని నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి కోరారు. ఉప్పల్ నియోజకవర్గంలోని కాప్రా సర్కిల్ లోని కాలనీలలో చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న, అవసరమైన అభివృద్ధి పనులను వెంటనే చేపట్టాలన్నారు. ఉప్పల్ నియోజక వర్గానికి కావాల్సిన నిధులను కేటాయించి, పనులను చేపట్టాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఉప్పల్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి సోమవారం కలిసి కాప్రా సర్కిల్‌లో చేపట్టాల్సిన పనుల గురించి వివరించారు. చాలా ప్రాంతాల్లో రహదారులు చాలా కాలం క్రితం నిర్మించబడ్డాయి. అవన్నీ ఇప్పుడు పూర్తిగా పాడైపోయాయి. అలాగే యల్లారెడ్డిగూడ శ్మశాన వాటికలో కూడా అభివృద్ధి సదుపాయాలను కల్పించాలని కోరారు. ఇసి నగర్, బి.యన్ రెడ్డి నగర్‌లలో సీసీ రోడ్ నిర్మాణ పనులు. మీనాక్షి నగర్, ఆఫీసర్స్, నాగార్జున నగర్ కాలనీలో సీసీ రోడ్ నిర్మాణ పనులు. చిన్న చర్లపల్లి, పెద్ద చర్లపల్లి, లక్ష్మి నగర్ ప్రాంతాల్లో సీసీ రోడ్ పనులు. నాచారం కార్తికేయ నగర్ పాడైన బీటీ రోడ్ స్థానంలో సీసీ రోడ్ వేయడం శుభం క్లాసిక్ అపార్ట్మెంట్స్ నుండి (ఇంటి నం: 4-1-216/157, 4-1-26/195) ప్రాంతాల్లో. డా.ఏఎస్. రావు నగర్ డివిజన్‌లోని శ్రీరామ నగర్, అణుపురంలో సీసీరోడ్ నిర్మాణ పనులు. కాప్రా డివిజన్‌లోని ఎల్లారెడ్డి గూడ శ్మశాన వాటిక అభి వృద్ధి పనులు. కాప్రాడి విజన్ లోని కృష్ణ నగర్‌లో ఇంటర్నల్ లేన్‌లలో సీసీరోడ్ వేసే పని ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఈ అభి. వృద్ధి పనులకు వెంటనే అను మతి మంజూరు చేయాలని కోరారు.



## ఎంసి పల్లి మున్సిపల్ కమీషనర్ పవన్‌కుమార్‌కు శుభాకాంక్షలు తెలిపిన మంద స్వామి



**శామీర్ పేట్ (జనంసాక్షి):** మూడుచింతలపల్లి మున్సిపల్ కమీషనర్ గా బాధ్యతలు స్వీకరించిన పవన్ కుమార్ ని తెలంగాణ ఉద్యమకారుడు, జిల్లా బిఆర్ఎస్ నాయకుడు మంద స్వామి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. పలు సమస్యలు కూడా ఈ సందర్బంగా అయన దృష్టికి తీసుకెళ్లారు. మున్సి పాలిటీ మరింత వేగంగా అభివృద్ధిలోకి తీసుకు రావడానికి అందరం కల్సిగట్టుగా పనిచేయ్యాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మాపూర్ బిఆర్ఎస్ జనరల్ సెక్రటరీ బండి నవీన్, యువ నాయకులు ఎనమైన మహేష్, గుట్టకింది సతయ్య, ఎస్టీ సెల్ నాయకులు సికిందర్, కొత్త అరుణ్, చింటూ, సంతోష్, అరుణ్, సుధాకర్ పాల్గొన్నారు.

## పేదల సొంతింటి కల తీర్చాలన్నదే లక్ష్యం

- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య
- గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి



**షాబాద్, జూన్ 03 (జనంసాక్షి):** ఇందిరమ్మ రాజ్యంలో పేదవాళ్ల సొంతింటి కల తీర్చాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ ఎలుగంటి మధు సూదన్ రెడ్డి అన్నారు. మంగళవారం షాబాద్, సంకపల్లి గూడ, నాగర్ కుంట, హైతాబాద్, అంతారం గ్రామాలలో మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ల శంకుస్థాపన పూజా కార్యక్రమాలు జరిపి అనంతరం లబ్ధిదారులకు మంజూరు పత్రాలను గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డితో కలిసి అందించిన చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య. అలాగే మండల కేంద్రంలోని పిఎసిఎస్ సొసైటీ భవనం దగ్గర జిలుగు విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు. భూభారతి పథకంలో భాగంగా మండల పరిధిలోని పోలారం, బొబ్బిలి గ్రామ రెవెన్యూ సదస్సు లో తహసిల్దార్ ఎండి అన్వర్, గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి తో కలిసి పాల్గొన్న చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అపర్ణ, గుడిమల్కాపూర్ మార్కెట్ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, సర్దార్ నగర్ మార్కెట్ చైర్మన్ పిసరి సురేందర్ రెడ్డి, సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సంజీవరెడ్డి, శ్రీరామ్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు కుమ్మరి చెన్నయ్య, గుండాల అశోక్, మాజీ సర్పంచులు జనార్దన్ రెడ్డి, ఖజామీయా పటేల్, నరేందర్ రెడ్డి, మహేందర్ గౌడ్, మునగపాటి నరసింహులు, బుచ్చయ్య, రవీందర్ నాయక్, ఆంజనేయులు, చెందిప్ప జంగయ్య, లింగం, కాంగ్రెస్ పార్టీ నాయకులు దండు రాహుల్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతే ప్రభుత్వం లక్ష్యం

- తుంకుంట మున్సిపల్ కమీషనర్ వెంకట్ గోపాల్




**శామీర్ పేట్ (జనంసాక్షి):** 100 రోజుల కార్యక్రమంలో భాగముగా మంగళ వారం రోజు తూంకుంట పురపాలక సంఘ పరిధిలోని 7 వ వార్డు లోని ద్వారకాపురి కాలనీ మరియు సాయి నగర్ కాలనీలో మున్సిపల్ కమిషనర్ వెంకట్ గోపాల్, కార్యాలయ సిబ్బంది తో పర్యటించి ప్రజలకు తడి, పొడి మరియు హానికరమైన చెత్తను ఇంటి వద్దే వేరు చేసి స్వచ్ఛ ఆటలకు అందజేయ్యాలని వార్డు ప్రజలకు అవ గాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘ మాజీ పాలకవర్గ సభ్యులు , పట్టణ ప్రజలు, యువజన సంఘాల సభ్యులు, మహిళా సంఘాల సభ్యులు,వివిధ కాలనీ అసోసియేషన్ల సభ్యులు, ఎంఈపిఎంఏ, ఆర్ పి లు,కార్యాలయ వివిధ విభాగాల అధికారులు,కార్యాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించండి

- విద్యార్థులకు నాణ్యమైన విద్యను పొందేందుకు కృషి చేయండి




**షాద్ నగర్ (జనంసాక్షి):** తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి నాణ్యమైన విద్యను విద్యార్థులు పొందేందుకు కృషి చేయాలని టీఎస్ యూటిఎఫ్ ఎన్రోల్మెంట్ ప్రచార జాతలో భాగంగా ఫరూఖ్ నగర్ మండలంలోని వివిధ గ్రామాల్లో విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ బడులలో తమ పిల్లల్ని చేర్పించాలని మంచి చదువు పొందాలని తెలియజేస్తు ప్రచార జాతను నిర్వహించారు ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ సీనియర్ నాయకులు కృష్ణయ్య మండల అధ్యక్షులు చంద్రశేఖర్ ప్రధాన కార్యదర్శి బిజిలీ సత్యం ఉపాధ్యక్షురాలు లక్ష్మీదేవమ్మ కోశాధికారి సురేందర్ ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## మణికొండ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి హరీష్ రావు జన్మదినం



**రాజేంద్రనగర్,జూన్3(జనంసాక్షి):** మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు జన్మదినం సందర్భంగా మణికొండ మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. మంగళవారం బీఆర్ఎస్ మణికొండ మునిసి పాలిటీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ ఆధ్వర్యంలో చింత చెట్టు కూడలి వద్ద ప్రత్యేకంగా తయారు చేయించిన బటర్స్కా కేకు కట్ చేసి జై తెలంగాణ, జై కేసీఆర్ జై హరీష్ రావు అంటూ హర్షద్వానాల మధ్య కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మణికొండ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకురాళ్ళు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ మంత్రి హరీష్ రావు జన్మదిన వేడుకలు

**కాప్రా, జూన్ 3 (జనంసాక్షి):** మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు జన్మదిన పురస్కరించుకొని ఏఎస్ రావు నగర్ డివిజన్ టిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు కాసం మైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి హాజరై కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పెద్దాపురం కుమారస్వామి,బేతాళ బాల్రాజ్ , షేర్ మణమ్మ,, మురళి పంతులు,రహీం,గడ్డం ప్రసాద్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పదో తరగతిలో మండల్ టాపర్ విద్యార్థిని తల్లిదండ్రులకు సన్మానం



**మర్పల్లి జూన్ 3 (జనంసాక్షి):** వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల కేంద్రంలో దామస్తాపూర్ గ్రామానికి చెందిన జ్యోతి పురుషోత్తం రెడ్డిల కుమార్తె శ్రీవాణి మర్పల్లి మోడల్ స్కూల్లో చదువుతుంది. ఇటీవల విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో 527 మార్కులు సాధించి మండల టాపర్గా నిలిచింది. వారికి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రమీల, ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు సన్మానించారు. విద్యార్థిని అమూల్యను పాఠశాల ప్రిన్సిపల్ సిబ్బంది ప్రశంసించారు.

## జొన్నల కొనుగోలు కేంద్రాన్ని మరో 15 రోజులు పొడిగించండి

- సహకార సంఘం చైర్మన్ ప్రవీణ్ రెడ్డి



**మర్పల్లి జూన్ 3 (జనంసాక్షి):** మండల కేంద్రంలో కొనుగోలు చేస్తున్న జొన్నల కేంద్రాన్ని మరో 15 రోజులు పొడిగించాలని సహకార సంఘం చైర్మన్ ప్రవీణ్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోనీ కొనుగోలు కేంద్రాన్నిమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సురేష్ యాదవ్, మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్ తో కలిసి సందర్శించారు. అక్కడ రైతులు జొన్నలను అధికంగా తీసుకురావడంతో మరికొన్నాళ్లు కొనుగోలను సాగించాలని మార్క్ పేడ్ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం వైస్ చైర్మన్ ఫసియుద్దీన్, పాల్గొన్నారు.

## మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు జన్మదిన వేడుకలు



**కాప్రా (జనంసాక్షి):** పురస్కరించుకొని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి మంగళ వారం మాజీ మంత్రి హరీష్ రావును కలిసి పూల బుక్కెను అందజేసి,శాలువాతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి ,సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు పుట్టిన రోజు వేడుకలు



**ఉప్పల్ జూన్ 03 (జనంసాక్షి):** మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు పుట్టిన రోజు సందర్భంగా హబ్సిగూడ డివిజన్ పరిధి లోని వెంకట్ రెడ్డి నగర్ బస్ స్టాప్ వద్ద హరీష్ రావు అభిమాని నవీన్ ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరంలో ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి.ఈకార్యక్రమంలో మాజీ కార్పొరేషన్ల ఛైర్మెన్‌లు డాక్టర్ ,ఎర్రోళ్ల శ్రీనివాస్, దుదిమేట్ల బాలరాజు , బిఆర్ఎస్ పార్టీ మల్కాజ్ గిరి పార్లమెంట్ ఇంఛార్జి రాగిడి లక్ష్మారెడ్డి గారు బిఆర్ఎస్ పార్టీ హాబ్సిగూడ డివిజన్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాబ్ నోటిఫికేషన్లు విడుదల చేయని పక్షంలో 18న ఆమరణదీక్ష



**ఓయూ జూన్ 03 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జూన్ 18 లోపు నిరుద్యోగులకు జాబ్ నోటిఫికేషన్లు విడుదల చేయని పక్ష ంలో ఈ నెల 18న ఆమరణ నిరాహారదీక్షకు కూర్చుంటానని నిరుద్యోగ జేఏసీ చైర్మన్ మోతిలాల్ నాయక్ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరిం చారు.ఈ మేరకు తెలం గాణ రాష్ట్ర ప్రభుత్వం జాబ్ నోటిఫికేషన్‌లను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ నిరుద్యోగ జేఏసీ చైర్మన్ మోతిలాల్ నాయక్ ఆధ్వర్యంలో మంగళ వారం ఉస్మానియా యూ నివర్సిటీ మెయిన్ లైబ్రరీ నుంచి ఆర్ట్స్ కళాశాల వరకు నిరు ద్యోగులు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు.

## నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం

✓ మేడ్చల్ జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింలు యాదవ్




**శామీర్ పేట్ (జనంసాక్షి):** విత్తన స్వయం సమృద్ధే లక్ష్యంగా రైతుల కు నాణ్యమైన విత్తనాలను పంపిణీ చేస్తున్నామని మేడ్చల్ జిల్లా మార్కె ట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్ అన్నారు. మంగళ వారం రోజు మూడుచింతలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రైతు వేదిక వద్ద మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బోమ్మలపల్లి నర్సింహులు యాదవ్ అద్వర్యంలో విత్త నాలను పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ నాయకులు బండి జగన్నాథం,కిసరి నర్సింహులు, వంగా లక్ష్మారెడ్డి ,మమిండ్ల మల్లేశ్ యాదవ్,జేర్రి పోతుల నర్సింహులు, వెంకట్ రెడ్డి,వంగ భూపాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,నారని రెడ్డి,కోమ్రయ్య, మల్లేష్ యాదవ్, రామస్వామి, ఇంద్రసేనారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

# రైతన్నకు చేరువలో నాణ్యమైన విత్తనం



- ప్రతి గ్రామానికి నాణ్యమైన విత్తనం

**జిల్లేడు చౌదరి గూడెం (జనంసాక్షి):** మండల కేంద్రంలోని రైతివేదికలో న్యాణమైన విత్తనలా గురుంచి రైతులకు అవగాహన కల్పించారు.గ్రామ గ్రామాన అనే కార్యక్రమం ఏర్పాట0 చేసి మండల ంలోని రైతులకు అవగాహన కల్పించి విత్తనాలను పంపిణీచేశారు. ఇందులో భాగంగా జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ జ్యోతి అరుణ కుమారి మాట్లాడుతూ. విత్తన శుద్ధి,విత్తనాలను రైతులు తయారు చేసుకొని 3పంటల వరకి వాడుకోవడానికి అనుకూలంగా ఉంటుంది అని అన్నారు .కె.న్.ఎం. వరిపేరు గల విత్తనాల గురించి వివరించారు. మేలైన వంగడాలను వాడితే మంచి దిగుబడిని ఇస్తాయని పేర్కొన్నారు. మండల వ్యవసాయ అధికారి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ..రైతులు రసాయనిక ఎరువులను ఒక క్రమపద్ధతిలో వాడాలి.ఎక్కువ ఎరువులు వాడితే ఎక్కువ దిగుబడి వస్తుందని అనుకోవడం నిజం కాదు.సరైన సమయంలో దశల వారీగా ఎరువులను వాడాలి.అదే విధంగా వ్యవసాయ అధికారుల సూచనలను పాటించాలి.సర్టిఫైడ్ విత్తనాలను వాడాలి అని రాజేందర్ రెడ్డి అన్నారు. జిల్లేడు చౌదరి గూడెం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చలివేంద్రం పల్లి రాజు మాట్లాడుతూ...రైతు భాగు కోరుకునే ప్రభు త్వం కాంగ్రెస్ ప్రభుత్వం.ఎప్పుడు లేనివిధంగా నుతనంగా సిఎం రేవంత్ రెడ్డి గారి ఆలోచన మేరకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు.మన ప్రియ తమ నాయకుడు ఎమ్మెల్యే శంకరయ్య ఆదేశాల మేరకు జిల్లేడు చౌదరిగూడెం మండల కేంద్రంలో ఈ కార్యక్రమం నిర్వహించారు రైతుల మేలు కోరే ప్రభుత్వం కాబట్టి వర్షాకాల పనులకు ముందే విత్తనాల పట్ల అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమం ఏర్పాటు చేసిన ందుకు రైతుల తరపునా సిఎం రేవంత్ రెడ్డికి, ఎమ్మెల్యే శంకరయ్య , వ్యవసాయ విశ్వవిద్యాలయ ం ప్రొఫెసర్ లకు రైతులు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంకట నరసింహ రెడ్డి ,మాజీ ఎంపీపీ తనయులు ఆంజనేయులు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు రవి, వెంకట్రాములు అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## జేఈఈ అడ్వాన్స్డ్ ఫలితాల్లో రెసోనెన్స్ జూనియర్ కాలేజీల అద్భుత విజయం




**హైదరాబాద్, జూన్ 3 (జనంసాక్షి):**హైదరాబాద్కు చెందిన రెసోనెన్స్ విద్యార్థి పల్లా శివ సంకేత్ రెడ్డి, ఐఐటీ ఫౌండేషన్ లేకుండానే ఆల్ ఇండియా ర్యాంక్ 102 సాధించి చారిత్రాత్మక ఘనత సృషించారు. రెసోనెన్స్ హైదరాబాద్ చెందిన విద్యార్థి, పల్లా శివ సంకేత్ రెడ్డి జేఈఈ అడ్వాన్స్డ్ 2025 పరీక్షలో ఎటువంటి ఐఐటీ ఫౌండేషన్ లేకుండా ఆల్ ఇండియా ఓపెన్ క్యాటగిరీలో 102వ ర్యాంక్ సాధించడం ఒక చారిత్రాత్మక ఘనత. తెలుగు రాష్ట్రాల చరిత్రలో ఇదే తొలిసారి, ఈ స్థాయిలో ర్యాంక్ సాధించడం రెసోనెన్స్ హైదరాబాద్‌కు ఒక కొత్త మైలురాయిగా భావిస్తున్నాము.

**మొత్తం ఫలితాల ముఖ్యాంశాలు:**

రెసోనెన్స్ హైదరాబాద్ కి చెందిన 21 మంది విద్యార్థులు, జేఈఈ అడ్వాన్స్డ్ 2025లో 1000లోపు ర్యాంకులు సాధించారు (ఓపెన్,ఇతర కేటగిరీలలో) .హైదరాబాద్లోని వివిధ రెసోనెన్స్ క్యాంపస్ల నుండి 170కుపైగా విద్యార్థులు, దేశంలోని ప్రముఖ ఐఐటీలలో ప్రవేశం పొందనున్నారు. ఈ సంవత్సరం హైదరాబాద్లోని ప్రతి రెసోనెన్స్ క్యాంపస్ నుండి విద్యార్థులు ఐఐటీల్లోకి ప్రవేశం పొందనున్నారు. “ఒక సాధారణ విద్యార్థి అసాధారణమైన ర్యాంక్ సాధించడాన్ని చూడటం, మన విద్యార్థులకి నిజంగా ఒక గొప్ప ప్రేరణగా నిలుస్తుంది,” అని రెసోనెన్స్ జూనియర్ కళాశాలల డైరెక్టర్ శ్రీ పూర్ణచంద్రరావు నార్రా అన్నారు. “సరైన మార్గదర్శనం, దృఢ సంకల్పం, మరియు నిరంతర శ్రమ ఉంటే అసాధ్యం అనే మాటే ఉండదని, టాప్ ర్యాంకులు షార్ట్కట్స్తో కాదు, నమ్మకం, స్థిరత, శ్రద్ధతోనే సాధించవచ్చు అని శివ సంకేత నిరూపించాడు. ఈరోజు రెసోనెన్స్ హైదరాబాద్ ఒక ట్రెండ్సెటర్గా నిలిచిందని, ఈ విజయం మన విద్యార్థుల కృషికి, అధ్యాపకుల నిబద్ధతకు, తల్లిదండ్రుల అపారమైన మద్దతుకు నిలువెత్తు ఉదాహరణ.” అని ఆయన పేర్కొన్నారు.

## అత్యాధునిక పద్ధతుల్లో రొమ్ము, గర్భాశయ క్యాన్సర్ గుర్తింపు

- ఈటెల, రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా స్క్రీనింగ్ మిషన్ ప్రారంభం



**అల్వాల్, జూన్ 3 (జనంసాక్షి):** మల్కాజిగిరి లోక్‌సభ ఎంపీ ఈటెల రాజేందర్, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సంయుక్తంగా మంగళవారం అల్వాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అత్యాధునిక క్యాన్సర్ స్క్రీనింగ్ మిషన్‌ను ప్రారంభించారు. రేడియేషన్ అవసరం లేకుండా రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్‌ను గుర్తించే దేశంలోని తొలి స్క్రీనింగ్ ఇనిషియేటివ్ ఇది. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ తమ కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్ సర్వీసెస్ (సి యస్ ఆర్) నిధుల ద్వారా, మహిత స్వచ్ఛంద సంస్థ సహకారంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా తెలంగాణ డయాగ్నస్టిక్స్ మినీ హబ్‌కు కూడా శంకుస్థాపన జరిగింది. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఇది మైలురాయిగా నిలుస్తుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి డిఎంహెచ్ఓ డా.ఉమ గౌరీ, డిప్యూటీ డాక్టర్ శోభ, ఐఓసీఎల్ సీజీఎం బద్రీ నాథ్, కైలాష్, అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, మహిత డైరెక్టర్ రమేష్ శేఖర్ రెడ్డి, నేషనల్ బయోడైవర్సిటీ అథారిటీకి చెందిన మంకెన శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ నేతలు, వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## భూ భారతితో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

- పిఎసిఎస్ చైర్మన్ గట్ల కేశవరెడ్డి
- తలకొండపల్లి తహసిల్దార్ నాగార్జున



**తలకొండపల్లి జూన్03(జనంసాక్షి):** భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి భూ భారతి సదస్సు ఎంతగానో దోహద పడుతుందని పిఏసిఎస్ చైర్మన్ గట్ల కేశవరెడ్డి,తహసిల్దార్ నాగార్జున అన్నారు.మంగళవారం తలకొండపల్లి మండల కేంద్రంతోపాటు చీపునుంతల గ్రామాల్లో నిర్వహించిన భూ భారతి రెవెన్యూ సదస్సులో తహసిల్దార్ నాగార్జున మాట్లాడారు.రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను స్వీకరించి పరిశీలించి పరిష్కరిస్తామన్నారు.భూ భారతి చట్టం అప్పీలు వ్యవస్థను అమలు చేస్తుందని,భూ సమస్యలు ఉన్న రైతులందరూ సదస్సును వినియోగించుకోవాలన్నారు.కొత్త పాస్ బుక్‌లో పేరు తప్పులు పడ్డా,కులం నమోదు తప్పుపడ్డ,భూ యజమాని మరణించినట్లయితే విరాసత్,సాదా బైనామా కబ్జాలో ఉన్నా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ప్రభుత్వం వెలువరించే మార్గదర్శకాలను అనుసరిస్తూ సాదాబైనామా పీఓటీలను క్రమబద్ధీకరించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ సంతోష్,ఏఎంసీ డైరెక్టర్లు శ్యాంసుందర్ రెడ్డి,అజీమ్, మండల గిర్ధవార్ శ్రావణ్ కుమార్,రెవెన్యూ సిబ్బంది శివకుమార్, రమేష్, గణేష్,పంచాయతీ కార్యదర్శి సత్యం,మాజీ సర్పంచ్ లలిత జ్యోతయ్య,మాజీ ఉపసర్పంచ్ పద్మ అనిల్,కాంగ్రెస్ నాయకులు రవీందర్ యాదవ్,ఆవంచ నరసింహారెడ్డి,మీసేవ మల్లేష్,జూలపల్లి శ్రీను,రైతులు పాల్గొన్నారు.

# హిందూ సాంప్రదాయాలు బోనాల పండుగ

- చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి
- వెంకటాపూర్ గ్రామంలో పోచమ్మ అమ్మవారికి బోనాల నైవేద్యం



**మొయినాబాద్. జూన్ 03 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రంలో కట్టుబొట్టు సాంప్రదాయం దేవతలకు బోనాల నైవేద్యం సమర్పణ భక్తిశ్రద్ధలతో అనవా యతిగా జరుగుతుందని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే కేసు రత్నం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భీమ్ భరత్ వెంకటాపూర్ మహేందర్ రెడ్డిలు పేర్కొన్నారు. మంగళవారము మండల పరిధి లోని వెంకటాపూర్ గ్రామంలో పోచమ్మ నూతన దేవాలయంలో బోనాల సంబరాలను ఆ గ్రామస్తులు బంధుమిత్రులతో కలిసి ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో వారు పాల్గొని అమ్మవారిని మక్కులు చెల్లించుకున్నారు మాట్లాడుతూ తెలంగాణ సాంప్రదాయం బోనాలు బతుకమ్మలు కట్టుబొట్టు అని తెలిపారు తెలంగాణలో ఏ గ్రామానికి వెళ్లిన ముందుగా దేవాలయాలు దర్శనాలు



ఇస్తాయని అన్నారు దేవాలయాల్లోని మనశాంతి ప్రశాంతత లభిస్తుందని పేర్కొన్నారు వెంక టాపూర్ గ్రామంలో నూతనంగా ఆలయ నిర్మాణాన్ని నిర్మించి విగ్రహ ప్రతి ష్టాపలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మహేందర్ రెడ్డి సరిత కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతూ వారిని సన్మానించారు ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ రెడ్డి మాజీ సర్పంచులు మనోజ్ కుమార్ రత్నం ప్రభాకర్ రెడ్డి నాయకులు వెంకటాపూర్ బాల్రాజ్ శ్రీనివాస్‌రెడ్డి వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు అభిమానులు బంధుమిత్రులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి జర్నలిస్టుల ఇళ్ల స్థలం ఫెన్సింగ్ కూల్చివేసి కబ్జాకు యత్నం

- స్థలం మధ్యలో నుంచి విద్యుత్ లైన్ స్తంభాల ఏర్పాటుకు యత్నం
- శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, చందానగర్ డిప్యూటీ కమిషనర్లకు ఫిర్యాదు
- ఫెన్సింగ్ కూల్చివేతపై క్రిమినల్ కేసు నమోదుకు డిప్యూటీ కమిషనర్ ఆదేశం

**శేరిలింగంపల్లి జూన్ 3 (జనంసాక్షి):** శేరిలింగంపల్లి జర్నలిస్టుల ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం చందానగర్ లో కేటాయించిన భూమిలోకి అక్రమంగా ప్రవేశించిన కబ్జాదారులు స్థలం చుట్టూ రక్షణ కోసం ఏర్పాటు చేసిన ఫెన్సింగ్ ను తొలగించారు. స్థలం మధ్యలో నుంచి విద్యుత్ లైన్ ఏర్పాటు కోసం విద్యుత్ శాఖ అధికారులు స్తంభాల నిర్మాణ పనులు చేపట్టాగా, సమాచారం అందుకున్న శేరిలింగంపల్లి జర్నలిస్టులు పనులను అడ్డుకొని విషయాన్ని మంగళవారం శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ దృష్టికి తీసుకువెళ్లారు. ఫెన్సింగ్ కూల్చివేతపై ఎమ్మెల్యే గాంధీ, చందానగర్ డిప్యూటీ కమిషనర్, చందానగర్ కార్పొరేటర్ ఫిర్యాదు చేశారు. శేరిలింగంపల్లి మండల పరిధిలో పనిచేస్తున్న జర్నలిస్టుల ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం చందానగర్ లోని సర్వే నెంబర్ 174 లో 1 ఎకరా స్థలాన్ని గతంలోనే కేటాయించిన విషయం తెలిసిందే. రెవెన్యూ అధికారులు హద్దులు నిర్ణయించి, పొజిషన్ హ్యాండ్ ఓవర్ చేసిన ఈ స్థలం చుట్టూ జర్నలిస్టులు ఖడీలు ఏర్పాటు చేసి రక్షణ కోసం ఫెన్సింగ్ వేశారు. సోమవారం కొంతమంది కబ్జాదారులు ఫెన్సింగ్ కూల్చివేసి జర్నలిస్టుల ఇళ్ల స్థలంలోకి అక్రమంగా ప్రవేశించారు. దీంతోపాటు ఈ స్థలానికి పక్కనే ఉన్న ప్రైవేట్ స్థలంలో ఉన్న విద్యుత్ లైన్ ను మార్చి, జర్నలిస్టుల ఇళ్ల స్థలం మధ్యలో నుంచి స్తంభాలను ఏర్పాటు చేసేందుకు విద్యుత్ శాఖ అధికారులు పనులు చేపట్టారు. విషయం తెలుసుకున్న జర్నలిస్టులు విద్యుత్ శాఖ అధికారుల పనుల



ను అడ్డుకొని మంగళవారం శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ దృష్టికి విషయాన్ని తీసుకువెళ్లారు. ఫెన్సింగ్ కూల్చివేతపై ఎమ్మెల్యే గాంధీకి ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి మాటాడారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ అధికారుల తీరుపై జర్నలిస్టులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పక్క స్థలంలో ఉన్న విద్యుత్ లైన్ ను మార్చి తమ స్థలంలో స్తంభాలు ఏర్పాటు చేయడం చట్టవిరుద్ధమని ఏడీఈని ప్రశ్నించారు. దీంతో తప్పు తెలుసుకున్న విద్యుత్ శాఖ అధికారులు నాటిన స్తంభాలను తొలగిం చడంతో పాటు పనులు చేపట్టిన కాంట్రాక్టర్ పై శాఖపరమైన చర్యలు తీసుకుం టామని హామీ ఇచ్చారు. ఫెన్సింగ్ కూల్చివేతపై శేరిలింగంపల్లి జర్నలిస్టులు చందానగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన డిప్యూటీ కమిషనర్ ఫెన్సింగ్ కూల్చివేసిన వారిపై చట్ట ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేయాలని చందానగర్ పోలీసులకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు యూనియన్ల నాయకులు, శేరిలిం గంపల్లి ప్రెస్ క్లబ్, టెంజు కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి జర్నలిస్టులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి రెవెన్యూ సదస్సులు

- తహశీల్దార్ పద్మావతి



**బొంరాస్ పేట,జూన్ 3 (జనంసాక్షి):** భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి రెవిన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ పద్మావతి అన్నారు. మండల పరిధిలోని భూ భారతి రెవెన్యూ సదస్సులో భాగంగా చౌదరిపల్లి, లింగంపల్లి గ్రామాల్లో రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. చౌదర్పల్లిలో 13,లింగంపల్లిలో 10 దరఖాస్తులు రైతుల రావడం జరిగిందన్నారు .బుధవారం రేగడిమైలారం గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు



**కీసర ,జూన్ 3(జనంసాక్షి):** షామీర్పేట్ మండలంలోని మజీద్పూర్ గ్రామంలో నూతనంగా నిర్మించి, శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆలయ కమిటీ, గ్రామ ప్రజల ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ నాయకులు మాజీ వార్డు సభ్యులు సాయినాథ్ గౌడ్, విజయ్, సురేష్ మరియు అనిల్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేణుక ఎల్లమ్మ తల్లి ఎంతో మహిమ గల ఆది దేవత అని కొనియాడారు.

## హైదరాబాద్ చాప్టర్ మేనేజింగ్ కమిటీ ఛైర్మన్‌గా ఖాజా జలాల్ ఉద్దీన్




**హైదరాబాద్, జూన్ 3 (జనంసాక్షి):** ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ చాప్టర్ మేనేజింగ్ కమిటీ ఛైర్మన్‌గా 2025 – 26 సంవత్సరానికి సీఎంఏ ఖాజా జలాల్ ఉద్దీన్ ఎన్నికయ్యారు. ఈ ఎన్నిక 2025 మే 31న జరిగింది. ఆయన గతంలో ఫెలో మెంబర్‌గా ఉన్నారు. ఆయనకు రెండు దశాబ్దాలకు పైగా అనుభవం ఉంది. ముఖ్యంగా కాస్ట్ అకౌంటింగ్ రికార్డులు, కాస్ట్ ఆడిట్‌లు, ఎంఐఎస్, అకౌంట్స్, ఫైనాన్స్, ఆడిటింగ్, ఆదాయపు పన్ను, అంతర్గత ఆడిట్లు, బ్యాంక్ ఆడిట్లు, జీఎస్‌టీ వంటి విభాగాల్లో విశేష సేవలు అందించారు. ప్రస్తుతం ఆయన ప్రాక్టీసింగ్ కాస్ట్ అండ్ మేనేజ్‌మెంట్ అకౌంటెంట్‌గా పని చేస్తున్నారు. కాస్ట్ అకౌంటింగ్ రికార్డులు నిర్వహించడం, అకౌంటింగ్, జీఎస్టీ వంటి రంగాలలో విశేష అనుభవం ఉంది. వైస్ ఛైర్మన్‌గా సీఎంఏ ఎన్ గణేష్, కార్యదర్శిగా సీఎంఏ కీర్తి గుప్తా, కోశాధి కారిగా సీఎంఏ ముసునూరి బాలకృష్ణ ఎన్నికయ్యారు. ఇతర మేనేజింగ్ కమిటీ సభ్యులుగా సీఎంఏ డాక్టర్ లావణ్య కందూరి, సీఎంఏ హిమ విద్య సనగవరపు, సీఎంఏ డీ వెంకట రాంబాబు, సీఎంఏ ఎల్ ఎన్ శృతి కనిగల్పుల, సీఎంఏ ఈవీ ఉషారాణి ఉన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన పిఎసిఎస్ వైస్ ఛైర్మన్ అజయ్ ప్రసాద్



**బషీరాబాద్,జూన్ 03 (జనంసాక్షి):** బషీరాబాద్ మండల పరిధిలో కాశిం పూర్ గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని పిఎసిఎస్ వైస్ ఛైర్మన్ అజయ్ ప్రసాద్ సందర్శించడం జరిగింది.వరి కొనుగోలు కేంద్రంలో ఇప్పటి వరకు 25వేల బస్తాల వరి ధాన్యం ను కొనుగోలు చేయడం జరిగిందని,కొనుగోలు చేసిన రైతులకు వెంటనే డబ్బులు వాళ్ళ ఖాతాలలో జమ చేస్తుందని,ఐదువేల బస్తాలు వరి ధాన్యం సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.సకాలంలో తూకం బస్తాకు 41 కిలోలు వేయాలని ఐకెపి సిబ్బందికి పిఎసిఎస్ వైస్ ఛైర్మన్ అజయ్ ప్రసాద్ చెప్పారు.ఈ కార్యక్రమంలో సిసి రాములు,నర్సమ్మ ,గ్రామ సంఘం అధ్యక్షురాలు మంగమ్మ,కమిటీ సభ్యులు, పాల్గొన్నారు.

## వెంకటాపురంలో రూ.14 లక్షల వ్యయంతో సీసీ రోడ్డుకు శంకుస్థాపన




**అల్వాల్, జూన్ 3(జనంసాక్షి):** వెంకటాపురం డివిజన్‌లో రూ.14 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డుకు మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పన తమ ప్రాధాన్య కర్తవ్యమని తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి ప్రతి సమస్యకు పరిష్కారం కలిగించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్ మాట్లాడుతూ, స్థానికుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి పనులు వేగవంతం చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు శివశంకర్ రెడ్డి, గోపాల్, అనిల్ రెడ్డి, సయ్యద్ మోసిన్, ప్రభాకర్, జె.డి పాల్గొన్నారు.